181) భూపాళం

ప॥ ఇదివో మాయింట నేడు యింత సేసె గృష్ణుడు । అదివో మాయింటాను అంత సేసె గృష్ణుడు ॥

చ॥ గంట వాగకుండా నిండ గసవు దురిగి మా- । యింటివారు నిద్దిరించ నిల్లుచొచ్చెను ।
అంటివచ్చి వొకదూడ ఆపూరి మేసితేను । గంట గణగణ వాగె గక్కన మేల్కొంటిమి ॥

చ॥ వొక్కరోలు దాపు పెట్టి వుట్టియెక్కి అందుమీద । చక్కెరెల్లా మెసగి మాచంటివానిని ।
వుక్కబట్టి వుట్టిమీద నునిచి రోలు దీసె । చొక్కి తా నెందున్నాడో చొప్పు ఇదే కంటిమి ॥

చ॥ ఆవుల వెళ్ళవిడిచె నవి నేదోలు తేబోతే । నీవల దూడల దెచ్చి యింటిలో గట్టె ।
దావతి నింతా వెదకి తలుపు దెరిచితేను । శ్రీవేంకటేశు మాయ జిక్కి లోన నున్నవి ॥